జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నిజామాబాద్
గురువారం, 26, సెప్టెంబర్ 2024 2 పేజీలు

## గ్రామ మంచి నీటి సహాయకులకు శిక్షణా తరగతులు




2లో..

# పి డి ఎస్ యు స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేయండి




**బోధన్ రూరల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 25 :**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50 వసంతాల స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేయాలని బుధవారం బోధన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థి ప్రదర్శన పేరుతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

2లో..

## నేడే రేషన్ డీలర్లకు పరీక్ష



2లో..

**బోధన్ రూరల్,ప్రజాజ్యోతి సెప్టెంబర్ 25 :**
బోధన్ డివిజన్ లో ఖాళీగా ఉన్న 18 రేషన్ దుకాణాలకు ఖాళీలను పూరించేందుకు ప్రభుత్వం ద్వారా నోటిఫికేషన్ విడుదలైనట్లు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తెలిపారు.సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ దుకాణాల నిర్వహణ కోసం 227 మంది అభ్యర్థులు దరఖాస్తు కోగా 180 దరఖాస్తులను ఆమోదించినట్లు వారు తెలిపారు.47 దరఖాస్తులలో వయస్సు తేడాతోపాటు నిబంధన ప్రకారం లేని దరఖాస్తులను తిరస్కరించినట్లు వెల్లడించారు.

# నేడే రేషన్ డీలర్లకు పరీక్ష

**బోధన్ రూరల్,ప్రజాజ్యోతి సెప్టెంబర్ 25 :**
బోధన్ డివిజన్ లో ఖాళీగా ఉన్న 18 రేషన్ దుకాణాలకు ఖాళీలను పూరించేందుకు ప్రభుత్వం ద్వారా నోటిఫికేషన్ విడుదలైనట్లు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తెలిపారు.సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ దుకాణాల నిర్వహణ కోసం 227 మంది అభ్యర్థులు దరఖాస్తు కోగా 180 దరఖాస్తులను ఆమోదించినట్లు వారు తెలిపారు.47 దరఖాస్తులలో వయస్సు తేడాతోపాటు నిబంధన ప్రకారం లేని దరఖాస్తులను తిరస్కరించినట్లు వెల్లడించారు.అభ్యర్థులు 26వ తేదీన పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే పరీక్షకు హాజరు కావాలని,అభ్యర్థులు పరీక్షకు సమయపాలన పాటించాలని అన్నారు.ఉదయం 11 గంటల నుండి ఒకటిన్నర గంటల వరకు ఈ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రానికి రావాలని అన్నారు.ఎవరికైనా హాల్ టికెట్ అందని



పక్షంలో పరీక్షా కేంద్రం వద్ద పొందవచ్చని ఆయన స్పష్టం చేశారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కోసం అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# పి డి ఎస్ యు స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేయండి


**బోధన్ రూరల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 25 :**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50 వసంతాల స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేయాలని బుధవారం బోధన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థి ప్రదర్శన పేరుతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్,జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.అనిల్ కుమార్ లు మాట్లాడుతూ కామ్రేడ్ జార్జిరెడ్డి,జేసీఎస్ ప్రసాద్,శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్,రంగవల్లి, చేరాలు లాంటి విద్యార్థి అమరవీరుల త్యాగాల పునాదులపై పి డి ఎస్ యు ఉద్యమం నిర్మాణమైందన్నారు.1974 అక్టోబర్ 12,13 తేదీల్లో హైదరాబాదులో మొదటి మహాసభలు జరుపుకున్న పి డి ఎస్ యు ప్రస్తుతం స్వర్ణోత్సవాలు జరుపుకుంటుందన్నారు. విద్యార్థుల హక్కుల కోసం, కామన్ స్కూల్ విధానం కోసం 50 ఏళ్లుగా రాజీ లేని పోరు చేస్తున్నదన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం పోరాడుతూనే, సమాజంలోని దోపిడి పీడనలకు వ్యతిరేకంగా ఉద్యమించిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నదన్నారు.50 సంవత్సరాల విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించుకుని,భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొనడానికి ఈనెల




30న ఉస్మానియా యూనివర్సిటీలో భారీ ర్యాలీ నిర్వహించి,ఠాగూర్ ఆడిటోరియంలో స్వర్ణోత్సవ సభ నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ సభలను విద్యార్థులు,పూర్వ విద్యార్థులు,ప్రగతిశీల శక్తులు,ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు మాజీ నాయకులు బి.మల్లేష్,గంగాధర్ యాదగిరి గౌడ్,జిల్లా నాయకులు మహిపాల్, మౌనిక,అంబిక, గంగ,కిషోర్,రమేష్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ప్రతిమను సబ్ కలెక్టర్,ఏఎంసి ఛైర్ పర్సన్ కు బహుకరించిన రజకులు





**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 25 :**
26 న చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా ప్రభుత్వానికి ధన్యావాదాలు తెలిపారు.చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని బుధవారం సబ్ కలెక్టర్ వికాస్ మహతోను కోరుతూ ఆమె ప్రతిమను బహుకరించారు.అలాగే మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఆంకు సంధ్య దాముకు చాకలి ఐలమ్మ ప్రతిమను బహుకరించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘంబోధన్ డివిజన్ అద్యక్షులు కొన్నె వినోద్, రాంచందర్,మురళీ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ మంచి నీటి సహాయకులకు శిక్షణా తరగతులు

**ప్రజా జ్యోతి నిజామాబాద్ బ్యూరో :** నిజామాబాద్, సెప్టెంబర్ 25 : మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరాకు సంబందించిన నాలుగు అంశాలపై గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయని ఆ శాఖ ఈ.ఈ కె.రాకేష్ తెలిపారు. కోటగిరి, సిరికొండ, నందిపేట, భీంగల్ మండలాల్లో ఇప్పటికే శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో అక్టోబర్ 23వ తేదీ వరకు శిక్షణ తరగతులు కొనసాగేలా ప్రణాళిక రూపొందించామని అన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీ నుండి ఒక వ్యక్తికి మండల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. చేతి పంపుల మరమ్మతులు, పైపులైను లీకేజీలు అరికట్టడం, పంపుసెట్లు, ప్యానల్ బోర్డుల నిర్వహణ, నీటి నాణ్యత పరీక్షలపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. జిల్లా వ్యాప్తంగా మంచినీటి సరఫరాను మెరుగుపరుస్తూ, ఎక్కడ కూడా నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.








# సాటాపూర్‌లో దోమల నివారణకు స్పెషల్ స్ప్రే

**బోధన్ ప్రతినిధి సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):**
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో బుధవారం రోజున స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ అధ్యక్షతన దోమల నివారణకు మందును పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాపిస్తున్న సీజనల్ వ్యాధుల దృష్ట్యా గ్రామంలోని ప్రతి కాలనీలలో తిరుగుతూ మురికి కాలువలో మందును పిచికారి చేయించమన్నారు. అలాగే గ్రామంలోని ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించడం కనీస బాధ్యత అని మరియు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది , వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఇంచార్జ్ డి ఎల్ పి ఓ



**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 25 :** స్వేచ్ఛ సేవ కార్యక్రమంలో భాగంగా బోధన్ పట్టణంలోని పాన్ గల్లి లోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర న్ని బుధవారం ఇంచార్జ్ డి ఎల్ పి ఓ మధుకర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛా హి సేవ కార్యక్రమంలో భాగంగా పంచాయితీ సిబ్బందికి డాక్టర్ సమత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవదుర్గా సేవా సమితి లోగో ఆవిష్కరణ

**కోరుట్ల సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి**
శ్రీ దుర్గా శరన్నవరాత్రులను పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలో కాపువాడలో నవదుర్గా సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించే అమ్మవారి ఉత్సవాల కోసం నవదుర్గా సేవాసమితి వారి లోగో ను ఆవిష్కరించిన కోరుట్ల సీఐ సురేష్ బాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గా శరన్నవరాత్రులు భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్ర శేఖర్,సీనియర్ పాత్రికేయులు చౌల నవీన్,సేవా సమితి సభ్యులు పుప్పాల నాగరాజు,నీలి షణ్ముఖ ,గోనే ఆకాశ్,శ్రీరాముల హేమంత్,అయిండ్ల రాహుల్,నీలి శ్రవణ్,రాధరపు పాల్గొన్నారు.

